విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
గురువారం, 17 నవంబర్ 2022

## విద్యార్థినులు మానసిక ధైర్యం అలవర్చుకోవాలి



**సాలూరు, నవంబర్ 16 ప్రభాతవార్త :** పట్టణంలో ఉన్న జ్యోతిబాపూలే ఆశ్రమ పాఠశాలకు స్టేట్ మహిళా కమిషన్ మెంబర్ గద్దం ఉమా, అధికారులు ఆకస్మికంగా సందర్శించి అక్కడ చదువుతున్న విద్యార్థులకు ఆరోగ్యంతోపాటు, మానసికంగా ధైర్యంగా ఉండాలని అవగాహన కల్పించారు. బుధవారం ఉదయం సాలూరు పర్యటనలో భాగంగా శ్రీనివాస్‌కాలనీ సమీపంలో ఉన్న జ్యోతిబాపూలే ఆశ్రమం పాఠశాలకు వెళ్ళి పాఠశాల బాలికతో మమైకమై వారి సమస్యలు తెలుసుకుని వారికి గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్‌పై అవగాహన కల్పించారు. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అమ్మాయిలు చిన్నప్పుడు నుంచే ధైర్యం అలవరుచుకోవాలని వారికి వచ్చిన సమస్యలు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ధైరంగా చెప్పాలన్నారు. అంతేకాకుండా బాగా చదువుకుని కలెక్టర్, ఇంజనీరు, డాక్టర్ అయి మేము ఎందులో తీసిపోమని నిరూపించి వారి కుటుంబ సభ్యులకు, దేశానికి మంచి పేరు తీసుకు రావాలని కోరారు. పాఠశాలలో ఉన్న సమస్యలు ఏమైనా ఉంటే గోప్యంఠ చెప్పాలని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. డిప్యుటీ డిఇఒ బ్రహ్మాజీరావు, జిల్లా పి.డి వరహాలు, సిడిపిఒ సత్యవతి, సుగుణ, ఎంఇఒ మల్లికార్జునరావు, ప్రిన్సిపాల్ పెంటయ్య పాల్గొన్నారు.

**సీమంతాలు కార్యక్రమంలో :**

స్థానిక బంగారమ్మ కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్తలు నిర్వహించిన సీమంతాలు, బారసాల కార్యక్రమంలో స్టేట్ మహిళ కమిషనర్ మెంబర్ గెడ్డం ఉమా పాల్గొన్నారు. అక్కడ ఆమె చేతుల మీదుగా గర్భిణీలకు సీమంతం చేసి, చిన్న పిల్లలకు అన్న ప్రసరణ చేశారు. గర్భిణీలకు పలు జాగ్రత్తలు చెప్పారు. వైద్య సేవలతో పాటు అంగన్వాడీ కేంద్రంలో ఉన్న సేవలు ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు.

## భూముల రీసర్వే వేగవంతం చేయాలి

**– ఉప తహశీల్దార్ పి.ఎస్.ఆర్.కుమార్**



**గరుగుబిల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త :** గరుగుబిల్లి మండల పరిధిలో శివ్వాం గ్రామంలో భూముల రీ సర్వే ప్రారంభించారని మండల ఉప తహశీల్దార్ పి.ఎస్.ఎల్.కుమార్ అన్నారు. ఆయన మాట్లాడుతూ రీ సర్వేలో భాగంగా విలేజ్ సర్వేయర్లు, విఆర్ఒలు సిబ్బంది 6గురు సభ్యుల టీమ్‌తో శివ్వాం గ్రామంలో బుధవారం గ్రామంలో ప్రభుత్వభూమి, వాటి సరిహద్దులను గుర్తిస్తారని చెప్పారు. గుర్తించుటకు ఉపయోగించే రోవర్ మూడు రోజుల నుంచి పని చేయలేదు. అందుకారణంగా గ్రౌండ్ కంట్రోల్ పాయింట్ గుర్తించే దోహద యంత్రం (రోవర్) సాంకేతిక లోపం వలన సర్వే కుంటుపడింది. ఈ కార్యక్రమంలో విఆర్ఒలు కరుణకుమార్, తవిటినాయుడు, సర్వేయర్లు జి.కృష్ణమూర్తి, శ్రీనివాసరావు, రామ్మోహనరావులతో పాటు సర్వేటీమ్ పాల్గొన్నారు.

## కాలుష్యాన్ని నివారించి.. ఉపాధి కల్పించండి




**మెరకముడిదాం, నవంబర్ 16 ప్రభాతవార్త :** మండలంలో కొండలావేరు గ్రామంలో సర్వే నెంబర్ 1 పిలో మెస్సర్స్, కోస్టల్ మినరల్స్, శ్రీ మదుకూరి రామరాజు, ఆర్.సత్యనారాయణరాజు క్వార్ట్ ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా కొండలావేరు పంచాయతీ గ్రామాలైన కొండలావేరు, భగీరథపురం, బాడాం గ్రామస్తులంతా క్వార్ట్ తవ్వకాల వలన కాలుష్యం అధికమవుతుందని దీంతో మొక్కలకు మానవాళికి ముప్పు వాటిల్లుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. దీంతో పాటు ఉపాధితో పాటు స్థానికులకు ఉద్యోగకల్పన చేపట్టాలని కోరారు. కోస్టర్ మినరల్స్‌వారు ఎనిమిది హెక్టార్లలో సాలీనా 265720 టన్నులు, శ్రీ ముదునూరి రామరాజువారు తొమ్మిది హెక్టార్లలో సాలీనీ 218400 టన్నులు సత్యనారాయణరాజు వారు ఏడు హెక్టార్లలో తవ్వకాలు చేపట్టేందుకు ఈ ప్రజాభిప్రాయసేకరణను చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గణపతిరావు కాలుష్య నియంత్రణ ఇంజనీరు సుదర్శనరావు, తహశీల్దార్ బొంతు రత్నకుమార్, కంపెనీ ప్రతినిధులు రామరాజు, మండల నాయకులు తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల విశ్వేశ్వరరావు, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ శిరివూరి రమణరాజు, పోలీసు సిబ్బంది, ఎస్.ఐ నవీన్ పడాల్, వైద్య సిబ్బంది అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాస్మోటిక్స్ ఛార్జీలు విడుదల చేయాలి!



**కొత్తవలస, నవంబర్ 16 ప్రభాతవార్త :** ఎస్.ఎఫ్.ఐ 30వ జిల్లా మహాసభలు డిసెంబర్ 3,4 తేదీల్లో బొబ్బిలిలో జరగనున్నాయి. వాటి జయప్రద కోసం బుధవారం కొత్తవలస స్థానిక ఎస్.సి అబ్బాయిల హాస్టల్లో మహాసభల ఒడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.హర్ష మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ నిరంతరం విద్యారంగంలో వస్తున్న మార్పులు, వాటివలన వచ్చే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళేందుకు అనేక ఉద్యమాలు, పోరాటాలు చేయడం జరుగుతుందన్నారు. నేడు కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో ఉన్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పేద, సామాన్యులకు ప్రభుత్వం ఉచిత విద్యను దూరం చేసే విధంగా జాతీయ విద్యావిధానాన్ని అమలు చేస్తున్నాయన్నారు. జాతీయ విద్యావిధానం వలన ప్రైవేటు విద్యకు పెద్దపీట వేసి, ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసి ప్రయతానలు చేస్తున్నాయన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వ విద్యను, సంక్షేమ హాస్టల్స్‌ను కాపాడుకోవల్సిన సామాజిక బాద్యత కలిగిన విద్యార్థి సంఘంగా మాపై ఉంద న్నారు. జిల్లా మహాసభల్లో విద్యారంగంలో వస్తున్న మార్పులపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు. మహాసభలు విజయవంతం చేసేందుకు మేధావులు, విద్యావేత్తలు, ఆర్థిక సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు జోసెఫ్, మూర్తి, లోకపతి తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరుకున్న కేసరి బీటీ రోడ్డు



**పాచిపెంట, నవంబర్ 16 ప్రభాతవార్త :** పాచిపెంట నుంచి కోడికాలువలస, కోటికిపెంట, కేసరి, ఆలూరు వరకు నిర్మించిన బిటి రోడ్డు గత ఆరు నెలల్లో భారీ వాహనాలు ప్రయాణీంచడంతో బీటీ రోడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని మధ్య మధ్యలో గుమ్ములు, గోతులు రాళ్ళు తేలి పోవడంతో ప్రయాణీకులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. ఈ రహదారి గతంలో ఐటిడిఎ ఇంజనీరింగ్ శాఖ రహదారి నిర్మాణం చేపట్టారు. విశాఖ రాయపూర్ గ్రీన్‌ఫీల్డ్ రహదారి మంజూరు కావడంతో ఈ రహదారి నిర్మాణం కోసం మెటీరియల్ భారీ వాహనాలతో తీసుకురావడానికి పాచిపెంట ఆలూరు రహదారి గుండా వాహనాలు తరుచూ తిరుగుతున్న ప్రయాణీస్తుంటాయి. పిరిమతుల మించి వాహనాలు ప్రయాణీంచడంతో బి.టి రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని రాలుతేలడం వలన ప్రయాణీంచే ద్విచక్రవాహనాలకు పాదచారులకు రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. సంబందిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి పాచిపెంట నుంచి ఆలూరు వరకు మాతుమూరు నుంచి కోడికాళ్లవలస, జంక్షన్ వరకు మరమ్మతులకు నిధులు మంజూరు చేసి రహదారి పనులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. కోట్లాది రూపాయలు ఏమిటో నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణం పనుల వలన పాచిపెంట ఆలూరు రహదారి శిథిలావస్థకు గురైందని పలువురు ప్రయాణీకులు వాపోయారు.

## స్వయం సహాయక సంఘాలు ఏ గ్రేడ్ సాధించాలి

**– వెలుగు ఏరియా కోఆర్డినేటర్ సీతారామయ్య**



**నెల్లిమర్ల, నవంబరు 16 ప్రభాతవార్త :** స్వయం సహాయక సంఘాలు పనితీరులో 'ఏ' గ్రేడు సాధించేందుకు కృషి చేయాలని వెలుగు గరివిడి ఏరియా కోఆర్డినేటర్ జి.సీతారామయ్య సూచించారు. స్థానిక మండల వెలుగు కార్యాలయంలో బుధవారం వెలుగు మండల సమాఖ్య సమావేశం జరిగింది. వెలుగు ఎపిఎం లోపింటి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఏరియా కోఆర్డినేటర్ సీతారామయ్య ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు.గ్రామ సమాఖ్యల అధ్యక్షురాళ్లు, విఓఎలను ఉద్దేశించి మాట్లాడారు. బ్యాంకు లింకేజి, స్త్రీ నిధి రుణాలు అర్హులందరికీ శత శాతం అందజేయాలని, అలాగే రికవరీపై కూడా దృష్టి సారించాలని అన్నారు. మహిళల ఆర్థిక అభ్యున్నతికి దోహదపడే చిన్న పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు. చిన్న పరిశ్రమల ఏర్పాటుపై పొదుపు సంఘాల మహిళలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో స్త్రీ నిధి విభాగం ఏరియా కోఆర్డినేటర్ వై.ఎర్రినాయుడు,డిఎంజి దుర్గాప్రసాద్, ఎస్‌విఇపి ఎపిఎం పద్మావతి,మండల వెలుగు ఎపిఎం లోపింటి సత్యనారాయణ,క్లష్టర్ కోఆర్డినేటర్‌లు పాల్గొన్నారు.

## సకల సౌకర్యాలతో జగనన్న కాలనీలు : ఎమ్మెల్యే



**బొబ్బిలి నవంబర్16 ప్రభాతవార్త :** జగనన్న కాలనీలో సకల సౌకర్యాలతో ఇంటి నిర్మాలు జరుగుతున్నాయిని ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు అన్నారు. బుధవారం స్థానిక టిక్కో గృహ సముదాయాలను అధికారులతో పరిశీలించారు. వీరితో పాటు మున్సిపల్ చైర్మన్ కమీషనర్ పరిశీలిలనలో ఎలక్ట్రిక్ ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనాలకు గురయ్యాయని కాలనీ లబ్ధిదారులు తెలియజేసారు. ఇలాంటి పనులు చేస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించారు. జగనన్న ఇళ్ళు నిర్మాణంతో పాటు రోడ్లు డ్రైనేజీలు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఇల్లులేని ప్రతీ పేదవానికి నాణ్యమైన ఇల్లు ఇవ్వడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. టిడ్కో లబ్ధిదారులకు ఇల్లు నిర్మాణం చేపట్టి అందివ్వడంలో అధికారులు చోరవ తీసుకోవాలని సూచించారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్‌ఆర్‌సిపి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. జనసేన నాయకులు చేస్తున్న వ్యాఖ్యలపై ఆయన అసహనం వ్యక్తం చేసారు. ఇల్లు నిర్మాణాలు జరుగుతున్న పనులు మీకు కనిపించలేదా అని ఎదురు ప్రశ్న వేసారు. మీరు చెప్పే మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. అసభ్య పదజాలంతో ఓటు బ్యాంకు పెరగదని, అలాంటి పదజాలంతో ఉనికిని కాపాడుకోవడానికి తప్ప రాజకీయాలకు పనికిరాదన్నారు. ఇల్లు నిర్మాణాలు పూర్తి చేసి లబ్దిదారులకు అందజేయడానకి సిద్దం చేస్తున్నామన్నారు.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు



**శృంగవరపుకోట, నవంబర్ 16 ప్రభాతవార్త :** 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల వేడుకలు ఎస్.కోట శాఖ గ్రంథాలయాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేసిన గ్రంథాలయ ఉద్యమకారులు ఎస్.ఆర్.రంగనాథన్, పోతూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణ చిత్రపటాలకు గ్రంథాలయ శాఖాధికారి బి.లక్ష్మి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రంథాలయంలో పుస్తక పఠనంతో కలిగే ప్రయోజనాలపై విద్యార్థులకు వివరించారు. అలాగే వారోత్సవాలు ఈ నెల 20వతేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వారోత్సవాలలో విద్యార్థులకు, మహిళలకు వివిధ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**గరివిడి, నవంబర్ 16 ప్రభాతవార్త :** గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక శాఖ గ్రంథాలయంలో పాఠశాల విద్యార్థుల మధ్య వ్యాసరచన పోటీలను నిర్వహించారు. కొండపాలెం, తాటిగూడ, గరివిడి పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. కాగా గ్రంథాలయ ఉద్యమ పితామహాలైన ఆక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్, పోతూరి నాగభూషణం, అయ్యంకి వెంకట రమణయ్యలను స్మరించి, వారి చిత్రపటాలకు పూలమాలలు వసి శ్రద్ధాంజలి ఘటించారు. స్థానిక గ్రంథాలయ అధికారి ఎం.ఉషారాణి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు కల్యాణం పాపారావు, తాటిగూడ పిఇటి బి.ఎం.శ్రీకాంత్ పాల్గని విద్యార్థులకు గ్రంథాలయాలు ప్రాముఖ్యత పుస్తక పఠనం వలన కలిగే ప్రయోజనాలు వివరించారు.

## 10వ వార్డులో బస్తీ సంపర్క్ అభియాన్ బస్సు యాత్ర



**పార్వతీపురం, నవంబర్ 16 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీలను అన్ని విధాలుగా అణగతొక్కుతున్నదని రాష్ట్ర బిజెపి ఎస్సీ మోర్చ అద్యక్షులు గుడిసె దేవానంద్ అన్నారు. బుధవారం రాష్ట్ర బిజెపి ఎస్‌సి మోర్చ ఉపాధ్యక్షులు సురగాల ఉమామహేశ్వరరావు, జిల్లా అద్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 10వ వార్డు పెద్ద మాదిక వీధిలోబస్తీ సంపర్క్ అబియాన్ బస్సుయాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బిజెపి ఎస్.సి మోర్చ అద్యక్షులు గుడిసె దేవానంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అద్యక్షులు సోము వీర్రాజు ఆదేశాల మేరకు రాష్ట్రంలో బస్తీ సంపర్క్ అఇయాన్ బస్సు యాత్ర చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో మారుమూల గ్రామాలకు వెళ్ళి తమ ప్రభుత్వం సిద్దాంతాలు దళిత సోదరుల పట్ల తమకు ఉన్న నిబద్ధతను తెలియజేయడం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్ళించి దళితులకు మోసం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోకడల వలన దళిత యువకుల ఉద్యోగ అవకాశాలపై ప్రభావం పడటం వలన యువకులు చెడు వ్యసనాలకు లోనై తమ బతుకులు పాడుచేసుకుని రోడ్డు మీద పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు నిమ్మక జయరాజు, పాలూరు భారతి, బిజెపి పార్వతీ పురం మండల అద్యక్షులు తిరుపతిరావు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం



**భోగాపురం, నవంబర్ 16 ప్రభాతవార్త :** మండలంలోని ముంజేరు పంచాయతీ పిట్టపేట గ్రామంలో ఇటీవల సంభవించిన ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన కుటుం బాలకు వైఎస్సార్‌సిపి మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారా యణరెడ్డి బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామానికి చెందిన బైరెడ్డి సూరప్పన్న, రాములప్పడు రెండు బాధిత కుటుంబాలకు 25 కేజీల బియ్యం ప్యాకెట్లు, దుస్తులతో పాటు వంటపాత్రలు, నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూడిక నూకరాజు పిడుగు రాంబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నియంత్రణపై "గుట్టు"లెన్నో!

**– చిరువ్యాపారులపై ప్రతాపం**



**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 16 ప్రభాతవార్త :** నగరంలో ప్లాస్టిక్ నియంత్రణపై అధికారులు దాగుడుమూతలు ఆడుతున్నారు. హోల్‌సేల్, రిటైల్ షాపులపై తూతూ మంత్రంగా దాడులు నిర్వహించి చిరువ్యాపారులపై ప్రతాపం చూపిస్తున్నారు. దీంతో నగరంలో ప్లాస్టిక్ నియంత్రణకు అధికారులు తీసుకుంటున్న చర్యలు అంతంతమాత్రమేననే విమర్శలు వినిపిస్తున్నాయి. పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుతామని అధికారులు చేస్తున్న ప్రకటనలు కూడా ప్రచారానికే పరిమితమవుతున్నాయి. చిల్లరవ్యాపారులను టార్గెట్ చేసి ప్లాస్టిక్ సామాగ్రిని స్వాధీనం చేసుకుంటున్న నగరపాలక ప్రజారోగ్యశాఖ అధికారులు హోల్‌సేల్ దుకాణాలపై కన్నెత్తి చూడటం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా కూరగాయలు, పండ్లు, తోపుడుబళ్లు వ్యాపారాలు చేసుకుంటున్న చిరువ్యాపారులపై కొరడా ఝళిపిస్తున్నారు. ప్లాస్టిక్ విక్రయదుకాణాల జోలికి వెళ్ళకుండా తమపై దాడులు చేసి ప్లాస్టిక్ సామాగ్రిని స్వాధీనం చేసుకుంటున్నారని పలువురు చిరువ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా నగరంలోని కన్యకాపరమేశ్వరికోవెల, ఎం.జి.రోడ్డు, బొండాడవీధి, పిడబ్ల్యుడి మార్కెట్, గంటస్తంభం రోడ్డుతోపాటు అనేక దుకాణాల్లో విచ్చలవిడిగా ప్లాస్టిక్ అమ్మకాలు జరుగుతున్నాయి. కొద్దిరోజుల క్రితం హోల్‌సేల్‌షాపులకు తాళాలు వేసిన నగరపాలక సంస్థ అధికారులు ఆ తరువాత మిన్నకుండిపోయారు. దీంతో అమ్మకాలు యధావిధిగా కొనసాగుతూనే ఉన్నాయి. చిల్లరవ్యాపారులపై దాడులు చేస్తున్న అధికారులు హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులపై దృష్టిసారించడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఈ కారణంగానే నగరంలో ప్లాస్టిక్ నియంత్రణ ఒక మిథ్యగానే మిగిలిపోతుందనే ఆందోళన నగర ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. కేంద్రప్రభుత్వ మార్గదర్శక సూత్రాలకు అనుగుణంగా నగరంలో ప్లాస్టిక్ నియంత్రణ చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. దీనిలోభాగంగా హోల్‌సేల్ ప్లాస్టిక్ షాపుల యజమానులను పిలిచి వారితో మాట్లాడారు. అయినప్పటికీ పెద్దగా ప్రయోజనం కనిపించడం లేదు. నగరంలో ప్లాస్టిక్ అమ్మకాలు నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు కొద్దిరోజుల క్రితం చేసిన ప్రకటనలు గాలిలో కలిసిపోయాయి. నగరపాలక సంస్థ ప్రజారోగ్యశాఖ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ల ఆధ్వర్యంలో చిల్లరవ్యాపారులపై మాత్రమే దాడులు జరుగుతున్నాయి. హోల్‌సేల్, రిటైల్‌వ్యాపారులపై పెద్దగా దృష్టిసారించడం లేదు. దీనివెనుక నగరపాలక సంస్థ అధికారుల "గుట్టు" ఏమిటో అర్థంకావడం లేదని నగరప్రజలు వాపోతున్నారు. కేవలం చిల్లరవ్యాపారులపై దాడులు నిర్వహించి ప్లాస్టిక్ సామాగ్రిని స్వాధీనం చేసుకున్నంతమాత్రనా ప్రయోజనం ఏమి ఉంటుందని వారు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికైనా హోల్‌సేల్, రిటైల్‌వ్యాపారులపై దాడులు నిర్వహించి పూర్తిస్థాయిలో అరికడితేనే నగరంలో ప్లాస్టిక్ నియంత్రణ సాధ్యమవుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి



**గజపతినగరం, నవంబరు 16 ప్రభాతవార్త :** అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి రమేష్ ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పలుశాఖల అధికారులతో సమన్వయ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి రమేష్ మాట్లాడుతూ జగనన్న గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని అన్నారు. డిసెంబర్ నాటికి శతశాతం పూర్తయ్యేలా లబ్దిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ కె.కిషోర్‌కుమార్, తహసీల్దార్ ఎం.అరుణకుమారి పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ



**కురుపాం, నవంబర్ 16 ప్రభాతవార్త :** కురుపాం త్రినాధస్వామి గుడి వద్ద ఘనంగా అయ్యప్ప పడిపూజను అయ్యప్ప స్వాములు నిర్వహించారు. బుధవారం శ్రీ సూర్య ధర్మశాస్త్ర సన్నిదానంలో సూర్యారావు గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజను నిర్వహించారు. కురుపాంలో ఈ ఏడాది సుమారు వంద మంది వరకు అయ్యప్పస్వామి మాలలు వేశారు. ప్రతిరోజూ ఘనంగా పూజలు నిర్వహించారు.

APGVB
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
రీజనల్ ఆఫీస్, హిమగిరి & సప్తగిరి థియేటర్స్ ప్రక్కన, విజయనగరం - 535005. (ధర్మపురి బ్రాంచ్)

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు) (రూల్ 8(1))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, రీజనల్ ఆఫీస్, హిమగిరి & సప్తగిరి థియేటర్స్ ప్రక్కన, విజయనగరం** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 సెక్షన్ 13(2)కు అనుబంధమైన రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు: 1) శ్రీమతి లెంక హారిక,** భర్త : వెంకట నవీన్ కృష్ణ, **2) శ్రీ పతివాడ వెంకట నవీన్ కృష్ణ,** తండ్రి: జగనాధరావు, ఇంటి.నెం.8-11-3, సున్నంబట్టి వీధి, రైల్వేస్టేషన్ రోడ్, విజయనగరం జిల్లా - 535003, **(ధర్మపురి బ్రాంచి : హెచ్‌ఎల్ ఖాతా నెం. 73155156288)** వారు **తేది.16-06-2022** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.9,18,070/-** (అక్షరాల తొమ్మిది లక్షల పద్దెనిమిది వేల డెబ్బై రూపాయలు మాత్రమే) + **తేది: 17-06-2022** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు చెల్లించవలసినదిగా **తేది.16-07-2022న** డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీతలు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 8 ప్రకారము **తేది.10-11-2022న** దిగువ పేర్కొన్న ఆస్తిని **నిర్మాణాత్మక స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.16-06-2022** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.9,18,070/-** (అక్షరాల తొమ్మిది లక్షల పద్దెనిమిది వేల డెబ్బై రూపాయలు మాత్రమే) + **తేది: 17-06-2022** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, రీజనల్ ఆఫీస్, రీజనల్ ఆఫీస్, హిమగిరి & సప్తగిరి థియేటర్స్ ప్రక్కన, విజయనగరం (ధర్మపురి బ్రాంచ్)** వారి ఛార్జికి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకంగా ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

**షెడ్యూలు-ఎ : శ్రీమతి లెంక హారిక మరియు పతివాడ వెంకట నవీన్ కృష్ణ గార్లు తనఖా పెట్టిన స్థిరాస్తి :** విజయనగరం జిల్లా, భోగాపురం సబ్ - రిజిస్ట్రార్ ఆఫీస్ పరిధిలో, పెదతాడివాడ రెవెన్యూ మరియు గ్రామం వద్ద, సర్వే నెం.138/10లోని ప్లాట్ నెం.153 మరియు 154లో 681 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 28.37 చ॥గ॥ల విస్తీర్ణం గల అవిభాజ్యపు వాటాతో గల భూమి. **మొత్తం 681 చ॥గ॥ల స్థలమునకు హద్దులు : తూర్పు:** పెదతాడివాడ గ్రామం రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.143 మరియు ప్లాట్ నెం.144 యొక్క ఖాళీ స్థలం, **ఉత్తరం:** ప్లాట్ నెం.152 యొక్క ఖాళీ స్థలం, **దక్షిణం:** ప్లాట్ నెం.155 యొక్క ఖాళీ స్థలం.

**షెడ్యూలు-బి :** పైన తెలిపిన "ఎ" షెడ్యూల్ మొత్తం స్థలం అందు "ధాంక్యు టవర్స్-3 పేరుతో గల నివాస ఆర్‌సిసి స్లాబ్ భవనం రెండవ అంతస్తులోని 900 చ॥అ॥లు (కామన్ ఏరియాలతో సహా) పరిధిలో గల ఫ్లాట్ నెం.306. ఈ 'బి' షెడ్యూలు ఆస్తి. **రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.306కు హద్దులు : తూర్పు:** కామన్ కారిడార్, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఫ్లాట్ నెం.307.

**తేది : 10-11-2022**
**స్థలం : విజయనగరం**

**అధీకృత అధికారి**
**ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు**

